నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 13 డిసెంబర్ 2025


# ముగిసిన ఎన్నికల ప్రచారం

**చివర రోజు భారీగా ర్యాలీలు**
**ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ప్రలోభాలకు ఎర**



**కోదాడ (నినాదం):** రెండో విడత ఎన్నికల ప్రచారానికితెరపడింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచే ప్రచారం ప్రారంభించిన అభ్యర్థులు, నామినేషన్లు పర్వం ముగిసిన తర్వాత జోరు పెంచారు. శుక్రవారం చివరిరోజు కావడంతో అధిక సంఖ్యలతో మద్దతుదారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. సాయంత్రం 5 గంటలకు ఎక్కడికక్కడ నిశబ్దం నెలకొంది. దీంతో సోషల్ మీడియా ద్వారా హోరెత్తిస్తున్నారు. జిల్లాలో రెండవ విడత లో మొత్తం 181 గ్రామ పంచాయతీ ల సర్పంచ్ లకు, 1628 వార్డ్ సభ్యులకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా 23 సర్పంచ్ లు, 166 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడంతో మిగిలిన 158 గ్రామ పంచాయతీల సర్పంచ్, 1462 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ సిబ్బంది కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు 1901 ఓ.పీ.ఓలు 2429 పోలింగ్ కోసం ర్యాండమైజేషన్ జరిపారు.

**పల్లెల్లో దావత్లు...**
పంచాయతీ ఎన్నికలతో ఎక్కడ చూసినా దావతే దర్శనమిస్తున్నాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడడంతో ఎక్కడికక్కడ రహస్య మంతనాలు జరుగుతున్నాయి. మందుబాబులు కోలాహలం చేస్తున్నారు. కొందరు అభ్యర్థులు దావత్లకు విముఖత వ్యక్తం చేస్తుండగా.. వారి సహచరులకు తలనొప్పి తప్పడం లేదు. మందు, విందుకు వారే నగదు సమకూరుస్తున్నారు.

**ఇక సోషల్ మీడియా జోరు..**
ప్రత్యక్ష ప్రచారం ముగియడంతో అభ్యర్థులు మిగిలి న రోజును సద్వినియోగం చేసుకోవడంపై దృష్టి సారించారు. దాదాపు అన్ని పంచాయతీల్లో అభ్యర్థుల పేరుతో ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న పంచాయతీ, మండల గ్రూపులతోపాటు కుల, యూత్ గ్రూపుల్లోనూ తమ గుర్తులు, హామీలు, గెలిచిన తర్వాత కూడా చేపట్టనున్న పనులతో పోస్టులు పెడుతున్నారు. విభిన్నంగా ఎడిట్లు చేసి వాట్సాప్ స్టేటస్‌లు పెడుతున్నారు.మద్దతుదారులతో కుటుంబ సభ్యులు సోషల్ మీడియాలో ప్రచారంతో దూసుకెళ్తున్నారు.

**మద్యం అమ్మకాలు బంద్..**
జిల్లాలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆయా మండలాల్లో మద్యం దుకాణాలను ఏర్పాటు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.రెండవ విడత ఎన్నికలు జరిగే పెనపహాడ్, చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, అనంతగిరి, చిలుకూరు మండలాల్లో లో మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. 14 ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాతనే షాపులు తెరుచుకోనున్నాయి.

**ప్రలోభాల ఎర..**
వారం రోజులుగా గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్న అభ్యర్థులకు శనివారం రాత్రి అత్యంత కీలకం. ముఖ్యంగా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రలోభాలను ఎర వేస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఒక్కో వార్డుకు ఒక్కో నాయకుడిని నియమించుకుంటున్నారు. మద్యం అమ్మకాలకు అనుమతి లేని రెండు రోజుల క్రితమే మద్యం డంప్ చేసుకున్నారు. శు క్రవారం రాత్రి నుంచే పంపిణీ. రహస్యంగా వెళ్లి ఓటర్లను కలిసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ద్వితీయ శ్రేణి నాయకులు అన్ని బాధ్యతలు చూస్తున్నారు.

## మామను కొట్టి చంపిన అల్లుడు, అత్తమామలపై హత్య కేసు నమోదు మహబూబాబాద్‌లో సంచలనం





**మహబూబాబాద్ డిసెంబర్ 12(నినాదం):** టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న కుటుంబ వివాదం మృతి ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అదనపు కట్నం వేధింపులు, దాంపత్య సమస్యలు చివరకు ప్రాణాంతక దాడికి దారి తీసి ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటనపై పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. బాలాజీ హిల్స్, పాత కలెక్టర్ ఆఫీస్ ప్రాంతానికి చెందిన బానోత్ లాలూ నాయక్ తన కూతురు (శ్రీ సాయిలహరికి కురవి మండలం గుండ్రాతిమడుగు పెద్ద తండాకు చెందిన గూగులోత్ గాంధీ బాబు సీతారాం)ను వివాహం చేశారు. అయితే వివాహం జరిగిన రోజుల నుండి సాయిలహరిపై అదనపు కట్నం పేరుతో భర్త గాంధీ బాబు, అతని తల్లితండ్రులు, ఆడపడుచులు మానసికంగా, శారీరకంగా వేధింపులకు పాల్పడుతున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో 11-12-2025, గురువారం రాత్రి సుమారు 11:30 గంటలకు సాయిలహరి తన తండ్రి లాలూ నాయక్‌కు ఫోన్ చేసి, భర్తతో పాటు అత్తమామలు కలిసి తనపై దాడి చేస్తున్నారని, ప్రాణహాని ఉందని కన్నీటితో తెలియజేసింది. దీనిపై ఆందోళన చెందిన లాలూ నాయక్ తన కుమారుడు ప్రదీప్తో కలిసి మిలిటరీ కాలనీలో ఉన్న నిందితుల ఇంటికి చేరుకున్నారు.అక్కడ చేరుకున్న వెంటనే లాలూ నాయక్‌ను రక్షించడానికన్నా, నిందితుడు గాంధీ బాబు, అతని తల్లితండ్రులు సీతారాం, కవిత ముగ్గురు కలిసి లాలూ నాయక్ మరియు ప్రదీప్‌పై దాడి చేసినట్లు ప్రదీప్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. చేతులతో, పిడిగుద్దులతో తీవ్రంగా కొట్టిన నిందితుల దాడిలో లాలూ నాయక్ ఛాతీ భాగం సహా శరీరంలోని పలు భాగాలపై గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. ప్రదీప్ కూడా దాడిలో గాయపడ్డాడు.ఈ ఘటనపై ప్రదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. నిందితుల అరెస్టు కోసం ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి. కేసు యొక్క పూర్తి వివరాలు దర్యాప్తులో వెలుగులోకొచ్చే అవకాశం ఉంది.ఈ ఘోర ఘటనతో ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది.

## గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తా : వెంకటేష్



**నినాదం, సిద్దిపేట, కొండపాక :** సర్పంచ్ పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చినట్లు తిమ్మారెడ్డి పల్లి సర్పంచ్ అభ్యర్థి కొయ్యడ వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తిమ్మారెడ్డి పల్లి ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ సేవ చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరిని కోరారు. గెలిచిన వెంటనే గ్రామంలోని ప్రధాన సమస్యలను గ్రామ సభ తీర్మానం తో పూర్తి చేయిస్తానని, గ్రామాన్ని అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## రాయపట్నం లిఫ్ట్‌ను పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 12 (నినాదం) :** ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలోని లిఫ్ట్ సబ్ స్టేషన్ శుక్రవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. రాయపట్నం గోదావరి వద్ద ఉన్న లిఫ్ట్‌కు సంబంధించిన సబ్ స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటనపై ఆరాతీశారు. రాయపట్నం లిఫ్ట్ ప్రాంతాన్ని స్థానిక మండల నాయకులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ పునరుద్ధరణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొని తగిన కార్యాచరణ నిమిత్తం పనులు వేగంగా జరిపించుటకు ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ ను చరవాణి ద్వారా సంప్రదించారు. దొంగిలించబడిన కాపర్ వైర్ స్థానంలో కొత్త సామగ్రి ఏర్పాటు కోసం అవసరమైన నిధులను ఆలస్యం లేకుండా విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట సంబంధిత అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేయండి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ డిసెంబర్ 12(నినాదం):** ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి, సుబ్బారెడ్డి గూడెం, అలగడప, రాయిని పాలెం, ముల్కల కాల్వ, అవంతిపురం, బాదల పురం, గూడూరు, కిష్టాపురం, కొత్తగూడెం, రుద్రారం, బొట్యా నాయక్, తండ, చింతపల్లి గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మంద సైదులు, చీమట పద్మ మథార్, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, బాణావత్ నాగలక్ష్మి వంశి, జంగిలీ శివలీల లింగయ్య, గాదనబోయిన మట్టయ్య, బొడ్డు సైదులు, కడియం గురవయ్య, మురళీను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కోరా రు. కార్యక్రమంలో నాయకులు ద్వైద సంజీవరెడ్డి, తలకొప్పుల సైదులు, శంకర్ నాయక్, జంగ్లీ లింగయ్య, బసవయ్యగౌడ్, వెంకటేష్ గౌడ్, సిపిఎం నాయకులు వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భద్రతాభావాన్ని నింపేందుకే ఫ్లాగ్ మార్చ్

**ధర్మపురి సీఐ - రాం నర్సింహారెడ్డి**



**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం) :** శాంతిభద్రతల పరిరక్షణ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం కల్పించడంతో పాటు ప్రజల్లో భద్రత భరోసా కోసమే జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ ఆదేశాల మేరకు ధర్మపురి సర్కిల్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ధర్మపురి సిఐ రామ్ నర్సింహా రెడ్డి, ధర్మపురి ఎస్ ఐ మహేష్ , సర్కిల్ సిబ్బంది తో కలిసి నేరెళ్ల, రాయపట్నం గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలందరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ఎవరైనా గందరగోళం సృష్టించడం, బెదిరింపులకు పాల్పడడం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు నిర్వహించరాదన్నారు. అభ్యర్థులు ప్రజలు ఎన్నికల నియమాలను పాటించాలని, డబ్బులు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు ప్రజలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్, గొల్లపల్లి ఎస్సై శ్రీ కృష్ణ సాగర్ రెడ్డి, బుగ్గారం ఎస్ఐ సతీష్, ధర్మపురి అదనపు ఎస్సై రవీందర్ మరియు సర్కిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదు**
**అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ హెచ్చరిక**



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలంలో రేపు జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే, వారిపై కఠిన చర్యలు తప్పవని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం వారి కార్యాలయంలో మాట్లాడుతూ.. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను బెదిరించడం, డబ్బు లేదా మద్యం పంపిణీ చేయడం, గుంపులుగా తిరగడం వంటి ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైన చర్యలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. కౌంటింగ్ అనంతరం ఎటువంటి ర్యాలీలకు, విజయోత్సవ సంబరాలకు అనుమతి లేదని గెలిచిన ఓడిన అభ్యర్థులు ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోవాలని తెలిపారు. ఎన్నికల కోడ్ ఈనెల 17 వరకు ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థిని గెలిపించండి

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**మల్యాల డిసెంబర్ 12 (నినాదం):** మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి వీరబత్తిని మాలతి ని సర్పంచ్ గా గెలిపించాలని స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రజలను కోరారు శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వ పరంగా అన్నివిధాల సహాయం అందిస్తామని వీరబత్తిని మాలతి బ్యాట్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మేజరిటి తో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి శోభారాణి ,రాంలింగా రెడ్డి ,ప్రతాప్ ,ప్యానల్ వార్డు సభ్యులు ,మహిళల లు ప్రజలు పాల్గొన్నారు.

## జయమ్మకు మనుబోతులగడ్డ జనం జేజేలు...!



**ఖానాపురం, డిసెంబర్12 (నినాదం) :** ఖానాపురం మండలం మనుబో తుల గడ్డ సర్పంచ్ అభ్యర్థి శివరాత్రి జయమ్మ-వెంకన్నకు జనం జేజేలు పలుకు తున్నారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికలకు అధికార కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా బరిలో ఉన్న శివరాత్రి జయమ్మవెంకన్న ఇంటింటా ప్రచారం జోరుగా సాగుతుంది. సర్పంచ్ అభ్యర్థి జయమ్మకు కేటాయించిన 'కత్తెర' గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి పట్టం కట్టాలని వారు ప్రజలను కోరుతున్నారు. సర్పంచ్ గా జయమ్మ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమంటూ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేయడానికి సిద్ధం అంటూ జనం జేజేలు పలుకు తున్నారు. గ్రామంలో నేలకొన్న సమస్యల పరిష్కారానికి రాజకీయాలకతీతంగా పని చేస్తానని హామీ ఇస్తున్నారు. వ్యక్తిగతంగా తాను పరిష్కరించడానికి కూడ సిద్ధమంటూ చెబుతున్నారు. తనను గెలిపిస్తే మనుబోతులగడ్డ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ఏలాంటి లాభపేక్ష లేకుండా నిస్వార్థంగా సేవ చేయడానికి ప్రజల ముందుకు వచ్చానన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గ్రామంలో అన్ని రోడ్లు సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడతామన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ లు ఖానాపురం అందిస్తామన్నారు. మనుబోతుల గడ్డ బుధరావుపేట బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో తాగునీరు, విద్య, వైద్య సదుపాయలు మెరుగుపర్చడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా కష్టం వచ్చినా ఆదుకుంటానన్నారు. సేవే మార్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ఈసందర్భంగా తెలిపారు.

## నిస్వార్థ ప్రజా సేవకుడు సర్పంచ్ అభ్యర్థి సాలి వీర నాయక్

**ఎన్నిక ఏదైనా గెలుపు ఆయన సొంతం**
**గంగారాం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు**
**మరోసారి అవకాశం ఇవ్వండి**
**అభివృద్ధి చేస్తా ప్రచారంలో దూసుకెళ్తున్న సాలి వీరా నాయక్**



**మహేశ్వరం, డిసెంబర్ 12 (నినాదం) :** నిస్వార్థంగా సేవ చేయడం ఆయన నైజం మహేశ్వరం మండలంలోని గంగారాం గ్రామపంచాయతీ సర్పంచి అభ్యర్థిగా బరిలో నిలుచున్న మునావత్ సాలీవీర నాయక్ మరొకసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజల ఆశీర్వాదంతో ఈ స్థాయిలో ఉన్నాన ని గడప గడపకు తిరుగుతూ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో గంగారం గ్రామ సర్పంచిగా మునావత్ సాలి వీరా నాయక్ గ్రామానికి నిస్వార్థంగా సేవలు అందించారు. గతంలో సాలి వీరా నాయక్ భార్య సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసి గ్రామస్తుల ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. నిరుపేదలకు నివేషణ స్థలాలు తెప్పించడంలో సఫలీకృతులయ్యారు. ఈ సారి గంగారం గ్రామపం చాయతీ సాలి వీరనాయక్ సర్పంచ్ అభ్యర్థి గా బరిలో ఉన్నారు. గతం లో చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ మరొక సారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతానని గతంలో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేస్తానని నాయకుడి గా కాకుండా సేవ కుడిగా గ్రామానికి సేవలు అందిస్తానని తెలిపారు. గతంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా మురికి కాలువలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని భవిష్యత్తులో గ్రామాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఒకసారి అవకాశం కల్పించి ఆశీర్వదించండి మీకు సేవకుడిలా పని చేస్తూ మీకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానని తెలిపారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గంగారాం గ్రామ పెద్దలకు ఆడపడుచులకు యువతీ యువకులను ఆయన కోరారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కచ్చితంగా ప్రజాపాలన చేస్తానని తెలిపారు.



## స్థానిక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మద్దతుతో**

**మహేశ్వరం, డిసెంబర్ 12 (నినాదం) :** లింగాల మండలం ధారారం గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దస్తగీర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ఈ స్థానిక ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన, మన గల్లీ సమస్యలు తెలిసిన,మీలో ఒకరైన ధారారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దస్తగీర్ గారిని మీకు పరిచయం చేయడానికి వచ్చాను మీ ఎమ్మెల్యేగా, ఈ ప్రాంత అభివృద్ధికి నా శక్తియుక్తులన్నీ ధారపోస్తున్నాను కానీ, అభివృద్ధిని మీ ఇంటి దాకా తీసుకెళ్లాలంటే, నాకు బలమైన తోడు కావాలి. ఆ తోడే మన ధారరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి దస్తగిర్ గారి, ఉంగరం గుర్తుకు,వార్డు మెంబర్లుకు, ఓట్లు వేసి ఈనెల 17.తేది నాడు ఉదయం 7.00గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించమని ధారరం గ్రామ ఓటర్ ప్రజలకు ఎమ్మెల్యే గారు మాట్లాడడం జరిగింది ..బి అదేవిధంగా ప్రజాపాలనలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి పట్టం కట్టి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను, గ్రామ ఓటర్లను, కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు ,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, మేధావులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలకు పోలీసు బందోబస్తు ఏర్పాటు

**జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 12(నినాదం) :** నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలకు కట్టుదిట్టమైన పోలీసు బందో బస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లాలో శనివారం జరగనున్న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష 2026 కోసం జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1340 మంది విద్యార్థులు హాజరుకాను న్నారని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి తెలిపారు.ఈ పరీక్షలు ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని, ప్రశాంతంగా జరిగేలా సంబందిత పోలీసుఅధికారులకు భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించి నట్లు తెలిపారు. జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవని, జిల్లాలో పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసుశాఖ సమగ్ర భద్రత ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం లో పోలీసు బందోబస్తు సిబ్బంది విధుల్లో ఉంటారని,సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు స్వయంగా పర్యవేక్షిస్తారని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. విద్యార్థులు భయపడకుండా ధైర్యం గా పరీక్ష రాయాలని ఎస్పీ సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 8:00 నుండి సాయంత్రం 04:00 వరకు 163 ( సెక్షన్ 144) సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలకు 500 మీటర్లు పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడ వద్దని ఆమె సూచించారు.

## రఘునాథపాలెం మండలం సర్పంచ్,ఉపసర్పంచ్‌లకు సన్మానం



**ఖమ్మం, డిసెంబర్ 12(నినాదం):** మొదటి విడత జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయం నందు జరిగింది.మండల అధ్యక్షులు వీరు నాయక్ మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మాజీ గ్రంధాలయం చైర్మన్ ఖమర్, నగర్ అధ్యక్షులు పగడాల నాగరాజు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మానం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు చేసిన వెనకాడకుండా వ్యతిరేకంగా ఎన్నికల్లో పోరాడి ఎన్నికైన 11 మంది సర్పంచ్ మరియు ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు కోటపాడు కొంటెముక్కల వెంకటేశ్వర్లు,మంచుకొండ తేజవత్ శంకర్,వేపకుంట్ల పొట్లపల్లి రమాదేవి, శివాయిగూడెం బానోతు సునీత,జీకే బంజర మాలోతు జ్యోతి,రాంఖ్యతండా గుగులోతు మూర్తి,బద్యతండా నునావత్ పెంట్యా,లచ్చిరాం తండా మాలోతు సుశీల, బంజర జర్పుల సౌందర్య,మూలగూడెం జర్పుల రవీందర్,కేవీ బంజర భూక్యా సరిత లకు సన్మాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు హరిప్రసాద్,మెంటం రామారావు,చెరుకూరి ప్రదీప్,నాయకులు మందడపు నరసింహారావు,పొట్లపల్లి రాజా, తాత వెంకటేశ్వర్లు,లక్షణ్ నాయక్, ముతయ్య, వెంకట్,రామకృష్ణ, దేవా,తారచంద్,శ్రీను, రాంబాబు, సునీల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి జీపీ సర్పంచ్ అభ్యర్ధి బరిలో ఎలిగటి కల్పన



**పాలేరు డిసెంబర్ 12 ( నినాదం):** బిజెపి బలపరిచిన నేలకొండపల్లి గ్రామపంచాయతీ అభ్యర్థి ఎలగటి కల్పన మాట్లాడుతూ తమ అమూల్యమైన ఓటు రింగు గుర్తుపై ఓటు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించండి. మీరు వేసే ఓటు అభివృద్ధికి మెట్టు ఖమ్మం జిల్లాలో మన గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని మన గ్రామాని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. బిజెపి అభ్యర్థి పొంగుర్తి సుధాకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు నీతి నియమాలు పాటిస్తూ ఎక్కడ కూడా డబ్బు తీసుకోకుండా ఎలిగటి కల్పన గెలిపించాలని ఈనాడు నరేంద్ర మోడీ నాయకత్వ ఈనాడు గ్రామ పంచాయతీకి వచ్చే నిధులను అన్ని కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చేయన్ని సీసీ రోడ్లు గాని సైడ్ డ్రైనేజీలు గాని వైకుంఠధామాలు అనేక పథకాలు కేంద్ర ప్రభుత్వ పథకాలే ఆ పథకాల ప్రజలు ఈనాడు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు. ఈనాడు అవినీతి కాంగ్రెస్ గుర్తించాలి అంతకుముందు పదేళ్లు పరిపాలించిన టీఆర్ఎస్ పార్టీ ఏం పని చేయలేదు. ఈనాడు కొత్త కార్యకర్తగా బిజెపి నుంచి పోటీ చేస్తున్న ఎలగటి కల్పన కి ప్రజలు పెద్ద చర్చ జరుపుతున్నారు. నేలకొండపల్లిలో మేము గెలుస్తామో ఓడిపోతామో తెలియదు గాని నేలకొండపల్లి ప్రజలందరూ కూడా బిజెపిని విచిత్రంగా చూస్తున్నారు.ఇంతగానో ప్రజల్లో చర్చ ఏందంటే నరేంద్ర మోడీ నాయకత్వన ఈనాడు కల్పన పోటీ చేయటం అభివృద్ధి కావాలంటే కేంద్ర ప్రభుత్వ పథకాలు అనేక సంక్షేమ పథకాలు ఈనాడు తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి పదేపదే ఎన్నో సార్లు అన్నాడు కేంద్ర ప్రభుత్వం నిధుల కోసం ఎన్నికలు పెడుతున్నామని అన్నాడు.అంటే రాష్ట్రంలో ఎలాంటివి నిధులు లేవు అని అందుకనే కలపన ని గెలిపించాలని భారతీయ జనతా పార్టీకి సపోర్ట్ చేయాలని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు అందరు కూడా ఈ ఎన్నికలలో మన కమలం పువ్వు నుంచి కాకుండా ఉంగరం గుర్తుగా మేము భారతీయ జనతా పార్టీ తరపున ఎలగటి కల్పనా గ్రామపంచాయతీ సర్పంచ్ గా బారీ లో దించటం జరిగినది కు ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారు. మీరందరూ కూడా బిజెపి తరఫున కమలం పువ్వు గుర్తు అదేవిధంగా నరేంద్ర మోడీ మోడీ తరపున ఏదైతే మా అభ్యర్థి ఉన్నారో సర్పంచ్ బారిలో ఉన్నారో ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరుకుంటున్నానని అన్నారు.

## సమస్యల పరిష్కారమే నా ధ్యేయం

### విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తా

### పొల్కేపహాడ్ సర్పంచ్ నక్క బంగారయ్య



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం):** గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే నా ధ్యేయమని పొల్కేపహాడ్ సర్పంచ్ నక్క బంగారయ్య అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోల్కేపహాడ్ గ్రామ సర్పంచ్ గా నక్క బంగారయ్య గెలుపొందిన సందర్భంగా శుక్రవారం గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆయన స్పందించారు. నాపై ఉన్న అభిమానంతో గ్రామ సర్పంచ్ గా గెలిపించినందుకు గ్రామస్తులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పంచాయితీ ఎన్నికల సందర్భంగా పలు వార్డుల్లో ప్రచారం చేసిన సందర్భంలో చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. గ్రామంలో చాలాచోట్ల సీసీ రోడ్లు లేవని, డ్రైనేజీ సౌకర్యం లేక రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తున్నదని చెప్పారు. చాలా చోట్ల విద్యుత్ స్తంభాలు లేక వీధులు చీకట్లో ఉన్నాయని, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కూడా గ్రామానికి అవసరమని అన్నారు. గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక అవసరం ఉందని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో అంగన్వాడి భవనం అవసరముందని, భవనం లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. నిత్యం గ్రామం నుండి విద్యార్థులు హైస్కూల్, జూనియర్ కళాశాలకు చదువుకునేందుకు గోపాల్ పేట మండల కేంద్రానికి, వనపర్తి పట్టణానికి వెళుతుంటారని, వారి కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, యువకులు చదువుకునేందుకు గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని, దీంతోపాటు హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో వైద్యం వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. పశు వైద్యశాల సబ్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యమైన పనులు దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు తమకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# రెండో విడత ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో జరిగే రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి 2వ దశ గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహణకు 13న పోలింగ్ మెటీరియల్ పంపిణీ, 14న పోలింగ్, ఓట్లు లెక్కింపు తదితర అంశాలపై రెవెన్యూ, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్ తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 10 గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ. కేంద్రాల్లో మెటీరియల్ తీసుకున్న సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14న ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండిమధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. తదుపరి ఖచ్చితంగా మధ్యాహ్నం 2గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని.పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓట్లు లెక్కింపు ఆలస్యం జరిగితే తెలియచేయాలని, ఆలస్యానికి కారణాలు తెలియచేస్తూ ఎన్నికల సంఘానికి తెలియచేయాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల అనుమతితో డిక్లర్ చేయాలని తెలిపారు. రెండవ విడత పోలింగ్ జరిగే మండలాల అధికారులు, సిబ్బందితో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటి కపుడు సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎక్కువ గ్రామ పంచాయతీలు ఉన్న మండలాల్లో గ్రామాల వారిగా 3 భాగాలుగా విభజించి ఇంచార్జీలను నియమించాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ లేని చోట మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ శ్రీలత, డీఈఓ రాజేందర్, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, ఆర్డీఓ రవి, అన్ని మండలాల ఎంపీడీఓలు, తహసిల్దారులు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటాం



- సేఫ్ నిధులతో సింగరేణి ప్రాంతాల అభివృద్ధికి కృషి
- పేదలు, కార్మిక కుటుంబాల సొంతింటి కల నెరవేరుస్తాం
- ప్రజల వెన్నంటి ఉండేది కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులే
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- చుంచుపల్లి మండలంలో విస్తృత ప్రచారం



**కొత్తగూడెం, డిసెంబర్12(నినాదం):** సింగరేణి కార్మిక వాడలు, ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న మాజీ కార్మికులకు ఉంటామని, సంస్థ క్వార్టర్లలో, సింగరేణి స్థలాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న మాజీ కార్మిక కుటుంబాలకు, కాంట్రాక్టు కార్మికులకు, సంస్థపై పరోక్షంగా ఆధారపడ్డ పేద కుటుంబాల ఇండ్లు, ఇండ్ల స్థలాలపై హక్కులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కార్మికప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాలైన గౌతంపూర్, రుద్రంపూర్, ఫోర్ ఇంక్లైన్, ప్రశాంతి నగర్, రామాంజనేయ కాలనీ, బాబు క్యాంపు, ఎన్ కె నగర్, నందా తండా, చుంచుపల్లి పంచాయతీల పరిధిలో కూనంనేని విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ, గ్రామ సెంటర్లలో జరిగిన సభల్లో కూనంనేని మాట్లాడుతూ మాజీ కార్మికులు, పేదలు, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు నివసిస్తున్న పాత క్వార్టర్లు, సింగరేణి స్థలాల నుంచి వెళ్లగొట్టె సింగరేణి చర్యలకు స్వస్తి చెప్పి స్వేచ్ఛగా నివసించే వెసులుబాటు కల్పించామన్నారు. సింగరేణి సేఫ్ నిధులతో ప్రభావిత గ్రామాల అభివృద్ధి, కార్మికవాడల్లో మౌలికవసతుల కల్పనకు కృషి జరిగిందన్నారు. కార్మికులు, పేదాలు, మాజీ కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. అనునిత్యం ప్రజల వెన్నంటి ఉంది వారి కష్టాలు, సమస్యలపై స్పందించి తీర్చేది కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులేనని 14న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో డబ్బు మూటలతొ వచ్చే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రచార కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జునరావు, పొలమూరి శ్రీనివాస్, యాండ్ర మహేష్, పొలమూరి శ్రీనివాస్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డి అహంకారం తగ్గించుకోవాలి

- అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న ఎన్నికల అధికారులు
- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం) :** ప్రతిపక్షాల మద్దతుతో గెలిచిన సర్పంచులను, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన అహంకారాన్ని తగ్గించుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మండిపడ్డారు.వనపర్తి మండలంలోని క్రిష్టగిరి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి మనీషా గెలుపు కోసం శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి లు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ తెలంగాణకు రావలసిన రూ.3000 కోట్ల కోసం రేవంత్ రెడ్డి ఎన్నికలు నిర్వహిస్తున్నాడని, ఇచ్చిన ఆరు గ్యారెంటీ లో ఏ ఒక్కటి హామీ కూడా నిలబెట్టుకోలేకపోయాడని విమర్శించారు. ప్రజలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, గ్రామాలలో గ్రామపంచాయతీకి నిధులు 100% కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. గ్రామాల్లో అధికార పార్టీకి ఎన్నికల అధికారులు కొమ్ముకాస్తున్నారని, మద్యం, డబ్బులు ఏరులై పారుతున్న ఎన్నికల అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్యే ప్రజల మద్దతుతో గెలిచిన సర్పంచులను మేడ బట్టి గెంటేస్తామని అనడం, మతి లేకుండా మాట్లాడడం సరైన పద్ధతి కాదని, భేషరతుగా వనపర్తి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ దగ్గరికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కోసం వస్తే సానుకూలంగా స్పందించి అభివృద్ధికి తోడ్పడుతున్నాడని ఆయన గుర్తు చేశారు. నీలాగా కేంద్ర ప్రభుత్వం అలా చెప్పడం లేదని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోని వనపర్తి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. రెండో విడతలో చిట్యాల, అచ్యుతాపురం, కిరియతాండం, దత్తాయపల్లి కిష్టగిరి, పెద్దగూడె, వశ్యతాండ మెంటేపల్లి, చందాపూర్ గ్రామాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, తిరుపతయ్య, అరవింద్, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

## మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి


- జిల్లా పరిశీలతరాలు కోర్ర లక్ష్మి



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 12 (నినాదం):** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న మండలాలకు సంబంధించి సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి సమక్షంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించడం జరిగింది.ఈ నెల 14న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మండలాల్లోని 2418 పోలింగ్ కేంద్రాలలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి .ఇందుకు సంబంధించిన సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే పైన పేర్కొన్న 10 మండలాలలో ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకుగాను 2898 మంది ప్రిసైడింగ్ అధికారులు ,3334 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులు అవసరం కాగా, ఇందుకు సంబంధించి ఆయా మండలాల వారిగా 2418 బృందాలను ఏర్పాటు చేస్తూ ర్యాండమైజేషన్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తోపాటు, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు ,నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఈడీఎం దుర్గారావు,ఎన్ ఐ సి అధికారి ప్రేమ్ తదితరులు ఉన్నారు.అబ్జర్వర్ నోడల్ ఆఫీసర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ ,ఇతర అధికారులు ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

## నూతన సర్పంచ్ విజేతలకు ఘనంగా సన్మానం

### గెలిచిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా గెలుపొందిన విజేతలకు శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించి అభినందించారు.మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ మద్దతుదారులు 34మంది సర్పంచులను, వార్డు సభ్యులను ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.అధికార పార్టీ అరాచకాలకు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి వీరోచితంగా పోరాడిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత ఈ ఎన్నికల్లో ప్రస్ఫుటించిందని, రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమని స్పష్టమైందని అన్నారు. గెలిచిన సర్పంచులు కష్టపడి పని చేసి ప్రజల మన్ననలు పొందాలని విజ్ఞప్తి చేశారు.రాబోవు ప్రభుత్వంలో అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు నిర్వహణపై అవగాహన



**మహాదేవపూర్ డిసెంబర్ 12,(నినాదం):** మండలంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు వార్డు సభ్యులు, సర్పంచ్ లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు నిర్వహణపై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం లో మహాదేవపూర్ మండల ఎన్నికల అబ్జర్వర్ సతీష్ మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థి నూతనంగా బ్యాంకులో ఖాతా తీయవలసి ఉంటుందని, వార్డ్ మెంబర్ 30 వేల రూపాయల వరకు ఎన్నికల ఖర్చు చేయవలసి ఉండునని, సర్పంచ్ అభ్యర్థులు 2011 జనాభా లెక్కల ప్రకారం 5000 జనాభా లోపు ఉన్న గ్రామపంచాయతీలో 1,50,000 వరకు, 5000 పైన జనాభా ఉంటే రెండు లక్షల యాభై వేలు వరకు ఎన్నికలలో ఖర్చు చేయుటకు అవకాశం ఉంటుందని తెలిపారు.సంబంధిత అభ్యర్థులు ఎన్నికలు పూర్తి కాగానే మండల పరిషత్ కార్యాలయంలోని ఎన్నికల ఖర్చు అబ్జర్వర్ జమ, ఖర్చుల వివరాలు అందించాలని తెలిపారు. అనంతరం మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతలపై ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవీంద్రనాథ్ తో పాటు ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

